# 2

## సంఘము :

# దాని వాడుక

## *EKKLESIA*(సంఘము) అనే పదం ఎలా ఉపయోగింపబడింది

1. **క్రొత్త నిబంధనలో ఈ పదం ఎన్నిసార్లు తర్జుమా చేయబడింది?** 115.
2. **ఏకవచనంలో అది ఎన్నిసార్లు తర్జుమా చేయబడింది – "సంఘము"?** 76.
3. **బహువచనంలో అది ఎన్నిసార్లు తర్జుమా చేయబడింది – "సంఘములు"?** 36.
4. **"సమాజము" అని అది ఎన్నిసార్లు తర్జుమా చేయబడింది?** 3.
   ఇక్కడ అది గుంపుకూడి ఎదిరించే, మరియు చట్టబద్ధమైన కూడికను సూచిస్తుంది (అపొ. 19:32, 39, 41).
5. **యేసు "సంఘమనే పదాన్ని" ఎన్నిసార్లు ఉపయోగించాడు (మత్తయి 16:18; 18:17)?** అపొ. 2:1లోని పెంతెకొస్తుకు ముందు "సంఘమనే" పదం ఎన్నిసార్లు ఉపయోగింపబడింది?

## సంఘము ఎలా ఉనికిలో ఉంటుంది

1. **సంఘపు ఉనికికి త్రోవచూపు ఆలోచన ఏది? స్థానికమైనది.**
   ఎ. స్థానిక సంఘమంటే అర్థమేమి? పెద్దలు, పరిచారకులు సేవ చేస్తూ, దాని సభ్యులు పని చేస్తూ, సువార్తికులు ప్రసంగించుతూ స్థానికంగా దేవుని పని చేయు యూనిట్ అయ్యింది.
   బి. క్రొత్త నిబంధనలోని కొన్ని స్థానిక సంఘములను పేర్కొనుము (అపొ. 8:1; రోమా 16:3–5; 1 కొరింథీ. 1:2; 16:1, 19; 2 కొరింథీ. 8:1; గలతీ. 1:2, 22; 1 థెస్స. 1:1; ప్రకటన 1:4).
2. **అపొ. 9:31లో ఏ యే ప్రాంతములలో రక్షింపబడినవారు "సంఘము"లో చేర్చబడ్డారు?**
   ఎ. "యూదయ, గలిలయ, సమరయలోని" సభ్యులు గల సంఘం ఎన్నడు కూడలేదు సరిగదా, దానికి పెద్దలు లేరు, పరిచారకులు కూడా లేరు.
   బి. అపొ. 9:31లో కింగ్ జేమ్స్ తర్జుమా బహు వచనాన్ని ఉపయోగించింది.
3. **మత్తయి 16:18లోను, ఎఫెసీ. 1:22లోను "సంఘమనే" పదం దేన్ని సూచిస్తుంది?** మొత్తముతో కూడిన, సార్వత్రికమైన, రక్షింపబడినవారందరిని సూచిస్తుంది. సార్వత్రికమైన సంఘానికి పెద్దలు పరిచారకులు లేరు, అది ఎన్నడూ కూడుకొనలేదు.

## సంఘము యొక్క మూల వస్తువు

1. “అన్యజనులలోని సంఘములవారు” అంటే అర్థమేమి (రోమా 16:4)? గలతీ. 1:22లో, ఏ మార్పు చేయబడిన భావం ఉపయోగింపబడింది?
2. “లవొదికయవారి సంఘములో” అని అనడంలో ఏ ఉద్దేశం తెలుపబడింది (కొలస్సీ. 4:16)?
3. “థెస్సలొనీకయుల సంఘము” అంటే అర్థమేమి (1 థెస్స. 1:1).
4. ప్రతి సంఘము ఎవరితో కూడినదైయుంది (1 కొరింథీ. 14:33)? ప్రతి క్రైస్తవుడు పరిశుద్ధుడేనా (అపొ. 26:18; హెబ్రీ. 12:14)?

## సంఘాన్ని గూర్చి ఎలా మాట్లాడాలి

1. ఏ మార్పులు లేకుండ, “సంఘమ”నే పదం ఎన్నిసార్లు ఉపయోగింపబడింది? 62.
2. కేవలం “సంఘములు” అనే పదం ఎన్నిసార్లు ఉపయోగింపబడింది? 29.
3. “దేవుని సంఘము” అనే ప్రయోగం ఎన్నిసార్లు ఉపయోగింపబడింది? 9.
4. “దేవుని సంఘములు” అనేది ఎన్నిసార్లు ఉపయోగింపబడింది? 3.
5. సంఘముతో క్రీస్తు ఎలా సంబంధం కలిగియున్నట్టు చెప్పుకున్నాడు (మత్తయి 16:18)?
6. సంఘాన్ని గూర్చి పౌలు ఎలా మాట్లాడాడు (అపొ. 20:28)? (రివైజ్డ్ తర్జుమా చూడు.)
7. హెబ్రీ. 12:23లో సంఘము ఎలా సూచింపబడింది?
8. సంఘములన్నియు ఎలా పిలువబడవచ్చు (రోమా 16:16)?

## క్రీస్తు మరియు సంఘము వేరుచేయబడనివారై ఉంటారు

1. సంఘమును కట్టినవారెవరు (మత్తయి 16:18)?
2. సంఘమునకు పునాది ఎవరు (మత్తయి 16:18; 1 కొరింథీ. 3:10, 11)?
3. కట్టడంలో క్రీస్తు ఏ స్థానాన్ని ఆక్రమించియుంటాడు (ఎఫెసీ. 2:20)?
4. సంఘముపైని క్రీస్తును దేవుడు ఏమిగా హెచ్చించాడు (ఎఫెసీ. 1:22)?
5. సంఘమంటే ఏమి (ఎఫెసీ. 1:23)? ఎవరి సంపూర్ణత సంఘమందు ప్రదర్శింపబడింది (ఎఫెసీ. 1:23)?
6. సంఘము ఎవరి శరీరమైయుంది (1 కొరింథీ. 12:27; ఎఫెసీ. 1:23)?
7. సంఘము ఎవరికి లోబడునదైయుంది (ఎఫెసీ. 5:24)?
8. సంఘానికి ఎవరితో వివాహం చేయబడింది (ఎఫెసీ. 5:23, 25, 27, 32)?
9. సంఘము దేనితో కొనబడింది (అపొ. 20:28)?
10. సంఘము కొరకు క్రీస్తు ఎంత ఘనమైన బలిని చెల్లించాడు (ఎఫెసీ. 5:25)?
11. సంఘాన్ని శుద్ధీకరించేదెవరు (ఎఫెసీ. 5:26)?
12. సంఘములో ప్రాముఖ్యత కలిగియున్నవారెవరు (కొలస్సీ. 1:18)? “క్రీస్తు సంఘాన్ని గూర్చి” తరచుగా మాట్లాడేది ఎందుకు (ఫిలిప్పీ. 2:8-11)?